సంచలనం సృష్టించిన నవల

# ఆమె ఓ ప్రభంజనం

(స్వాతి వీక్లి సీరియల్)



## డా॥ కె. కిరణ్ కుమార్

# ఆమే ఓ ప్రభంజనం

(స్వాతి సపరివారపత్రిక సీరియల్)

## డా॥ కె. కిరణ్ కుమార్

M.Com (Gold Medalist); M.Phil; Ph.D., ICWAI

❖ సంభాషణలతో కాక కథనానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన నవల.

❖ ప్రకృతి, రాజకీయాలు, కంప్యూటర్, స్టాక్ మార్కెట్ లాంటి ఎన్నో విషయాలు చర్చించిన నవల.

❖ మూసపోయిన కథనంతో కాక సైకాలజితో పాఠకులతో ఆడుకునే సరికొత్త కథ.

❖ అనితరసాధ్యశైలి, అద్వితీయ కథనంతో ఇతరులు వందపేజీల్లో చెప్పే కథనాన్ని కేవలం 25 పేజీల్లోనే చెప్పే అనితర వేగం గల శైలి (అనవసర సంఘటనలు మినహాయించి)

**AAME O PRABHANJANAM**
*(Serialised in Swati Weekly)*
*by*
**Dr. K. KIRAN KUMAR**

*Edition:*
December 2015

*Price :* **Rs. 100/-**

*Publishers:*
**SRI VAIBHAVA PUBLICATIONS**
102, Divyasai Apartments
1-9-285/9/1, Vidyanagar
Hyderabad-500 044
Phone : 040-23079116

**గమనిక**

ఈ నవలలో పాత్రలు, సన్నివేశాలు అన్నీ కల్పితం.
ఎవరిని ఉద్దేశించి రాయబడినవి కావు.

- రచయిత, పబ్లిషర్

# ముందుమాట

పదిహేను సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత రాసిన నవల ఇది. *15* సంవత్సరాల క్రితం రాసిన నా ఆఖరి నవల 'ఓ హృదయం లేని ప్రియురాలా' తర్వాత నేను నవలలు రాయడం మానేశాను. కంప్యూటర్, తదితర నాన్‌ఫిక్షన్ తెలుగు పుస్తకాలతో ట్రెండ్ మార్చుకున్నాను. దానికి కారణం.... నవలలకు అంతగా డిమాండ్ లేకపోవడం. టీవీ ఛానల్స్, ఇంటర్‌నెట్‌ల ప్రవేశంతో నవలలు చదివే పాఠకులు కరువయ్యారు. అదీగాక యువతీ యువకుల అభిప్రాయాల్లో తేడాలు వచ్చాయి. అంతకు ముందు నవలలు, కాల్పనిక సాహిత్యం చదివే యువత నేడు ఆ సమయాన్ని తన కెరీర్‌ని తీర్చిదిద్దుకోవడంలో నిమగ్నులయ్యారు.

ఈ నవలకు బీజం రెండేళ్ళ క్రితం పడింది. సరిగ్గా రెండేళ్ళ క్రితం నేను బాసర సరస్వతీ దేవాలయానికి వెళ్ళినపుడు చేతిలో ఓ నోట్ పుస్తకం పట్టుకొని కూర్చున్నాను. ఆ నోట్ పుస్తకంలో ఏం రాయాలో అని ఆలోచిస్తూ ఈ నవలలోని హీరోహీరోయిన్‌లు కలుసుకునే తీరు రాయడం మొదలుపెట్టాను. నిజానికి ఆ సరస్వతీదేవే 'నవల రాసి చాలారోజులయింది. ఒక కొత్త నవల మొదలుపెట్టు' అని ఆజ్ఞాపించిందేమో! ఆ సంఘటన జరిగిన మరో రెండు నెలలకు ఇదిగో ఇలా పూర్తిస్థాయి సంతరించుకొని ముందుగా 'స్వాతి' సపరివారపత్రికలో సీరియల్‌గా, ఆ తర్వాత ఇలా నవలగా వెలువడింది.

నిజానికి 15 సంవత్సరాల తర్వాత నవల రాసినా ఆనాటి ఉద్వేగం, ఆవేశం, వేగవంతమైన శైలి, కథనం నాలో ఇప్పటికీ ఉన్నాయా అని సందేహం వచ్చింది. అందుకే ఈనాటి ట్రెండ్‌కు అనుగుణంగా కథ తీసుకొని, ఆనాటి నా శైలి, కథనంతో నవలని చకచకా పరుగులు తీయించాల్సి వచ్చింది.

ఏది ఏమైనా ఈ నవల అందరికీ నచ్చేటట్లుగా సీరియల్ ద్వారా మరిన్ని నవలలు రాయడానికి పురికొల్పిన స్వాతి ఎడిటర్ శ్రీ వేమూరి బలరామ్ గారికి, నా ప్రతి రచనని ముందే చదివి చక్కటి సలహాలు ఇచ్చే నా శ్రీమతి జ్యోతి, కుమార్తెలు సాయిదేదీప్య, శ్రీలాస్యలకు నా కృతజ్ఞతలు. అంతేకాకుండా నవలలు కనుమరుగైన ఈ రోజుల్లో 'మీరు మంచి నవల రాయాలి' అని ప్రోత్సహించే మిత్రులు జి. రవికుమార్‌గారికి ధన్యవాదాలు. అంతేకాదు, ప్రతివారం సీరియల్ చదివి నన్ను ఉత్తేజపరిచిన పాఠకులకు కూడా నా ధన్యవాదాలు!

మీ

కె. కిరణ్‌కుమార్

# నాంది

ఆకాశం పగిలింది మిరుమిట్లుగొలుపుతూ. దట్టంగా అలుముకున్న నల్లటి మబ్బుల్లోంచి ఒక్కొక్క చినుకు నెమ్మదిగా కిందికి జారసాగింది.

తన ముందున్న భర్త కేసి చూసిందామె..

అతడిలో ప్రాణంలేదు. శవమై ఉన్నాడు.

చీకటి... గాలి... వర్షం... ఎన్నో సంవత్సరాలు తనతో కష్టసుఖాలు పంచుకున్న అతడు..

అతడి తలలోంచి కారుతున్న రక్తం ఆమె ఒడిని తడుముతోంది.

స్తంభించిన వాయువు తిరిగి చలనం సంతరించుకుంటూ వర్షానికి తోడవుతుంది.

ఒక్క క్షణం. ఆమె కదిలింది అతడివైపు. మృత్యువు ఒడిలో సేద తీరుతున్న అతడి నుదుటి మీద ఆమె పెదాలు ఆర్తిగా కదిలాయ్.

చీకటి కళ్ళు పెద్దది చేసి చూస్తోంది వాళ్ళకేసి భయపడ్డట్టుగా...

బయట వర్షం పెద్దదవుతోంది. ఎక్కడో పిడుగుపడ్డ శబ్దం.

తెరిచి ఉన్న అతడి కళ్ళను తన చేత్తో మృదువుగా మూసేసింది ఆమె,

అతడి కనురెప్పలు మూసుకొన్నాయ్ శాశ్వతంగా... మృత్యువు ఒడిలోకి మనశ్శాంతిని వెతుక్కుంటున్నట్లుగా...

నిర్లిప్తంగా... ఉద్వేగరహితంగా చూస్తుండిపోయిందామె.

❖❖ ❖❖ ❖❖ ❖❖

# కథాప్రారంభం

మరణించిన అతడికి అంత్యక్రియలు జరిగిపోయాయి.

రాత్రి రెండుగంటలవుతోంది. టేబుల్‌మీద ఫ్రేమ్‌లో నవ్వుతూ వున్న అతడికేసే చూస్తోందామె.

ఒక్కో క్షణం గడిచిపోతోంది.

తన చేతిలోని ఉత్తరాన్ని బయటకు తీసిందామె. బాగా నలిగిపోయి వుందది. భర్త శవం ఇంటికి వచ్చిన రోజే పోస్ట్‌లో వచ్చిందా లెటర్. ఇప్పటికే ఆ ఉత్తరాన్ని చాలా సార్లు చదివిందామె .

మరోసారి ఆ ఉత్తరం మీదున్న అక్షరాల వైపు తన చూపులను పరిగెత్తించిదామె.

## డియర్ మేఘ సంజనా,

ఈ ఉత్తరం నీకు చేరేనాటికి నేను ఈ లోకంలో ఉంటానో లేదో తెలియదు. కాని నేనెందుకు ఈ పరిస్థితుల్లో ఇరుక్కున్నానో చెప్పడం కోసమే ఈ ఉత్తరం రాస్తున్నాను.

ఢిల్లీలో డైనమిక్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో నేను చేరిన తర్వాత నీకు ఫోన్ చేయలేదు. ఎందుకు తెలుసా, నా ఫోన్ ట్రాప్‌లో ఉండటమే!

అందుకే నేను ఫోన్ చేయలేదు. అందుకు కారణం... నేను దేశద్రోహం కేసులో ఇరుక్కోవడమే! నేను దేశద్రోహం చేశానన్న ఆలోచనే నీకు షాక్  కలిగిస్తుంది కదూ! నిజానికి నేనేమి దేశద్రోహం చేయలేదు. అలా చేసినట్లుగా ఆధారాలు సృష్టించారు. వాటిని కనుక బయటపెడితె, ప్రజల దృష్టిలో, ప్రభుత్వ దృష్టిలో నేను దేశద్రోహినే. కోర్టు నాకు తప్పక మరణశిక్ష విధిస్తుంది.

అసలు విషయం వివరంగా రాస్తున్నాను. ఒక రోజు మా డైరెక్టర్ పిలిచాడు నన్ను. నేను వెళ్ళిన కొద్ది నిముషాల తర్వాత అన్నాడు.

“నువ్వొక సాఫ్ట్‌వేర్ తయారు చేయాలి”.

“ఏమిటిది సర్” అడిగాను.

“ఇతర దేశాల రక్షణ రహస్యాల వెబ్‌సైట్‌ల్లో ప్రవేశించి వారి డాక్యూమెంట్స్‌ను ఫోటోలుగా తీసే సాఫ్ట్‌వేర్ తయారు చెయ్యాలి”

“నో... అలాంటివి తయారు చెయ్యడం చట్టవిరుద్ధం...”

“అది నీకు అనవసరం. నీకు లక్షలు పోసేది నీ చేత నీతులు చెప్పించుకోవడానికి కాదు...! నాకు తెలుసు నీ దగ్గర ఆ సమర్థత వుందని”.

“ఉండొచ్చు! కాని అలాంటివి నేను చెయ్యను. అయినా అది మీకెందుకు?” అనుమానంగా అడిగాను.

“అది నీకు అనవసరం! తెలుసుకోవల్సిన అవసరం నీకు లేదు”.

"అలాంటప్పుడు నన్ను అడగొద్దు" అంటూ వెనక్కి తిరిగాను.

"ఒక నిమిషం.." పిలిచాడు వెనక నుండి.

ఏమిటన్నట్లుగా వెనక్కి తిరిగి చుసాను.

"ఇవి చూడు..." అంటూ కంప్యూటర్ ప్రింటర్‌లో నుండి కొన్ని ఫోటోలు ఇచ్చాడు.

అందులో నేను ఎవరెవరితోనో కరచాలనం చేసిన దృశ్యాలు ఉన్నాయి. నాకేం అర్థం కాలేదు.

"ఇదిగో ఈ నల్ల స్వెట్టర్ వేసుకున్నతను పాకిస్తాన్ ఐఎస్ఐ ఏజెంట్ కరీం! అతడితో నీవు కరచాలనం చేస్తున్నావు......"

నాలో షాక్! అవును అదెలా జరిగింది? ఆలోచించగా ఆలోచించగా గుర్తొచ్చింది. ఆ రోజు ఎయిర్ పోర్ట్‌లో నన్ను కంపెనీ తరపున రిసీవ్ చేసుకోవడానికి అతడు వచ్చాడు. నన్ను చూడగానే షేక్ హ్యాండ్ ఇచ్చాడు. తాను డైనమిక్ సాఫ్ట్‌వేర్ కంపెనీ మనిషని, నన్ను రిసీవ్ చేసుకొవడానికి వచ్చానని చెప్పాడు. ఆ తర్వాత ఓ ట్యాక్సీ మాట్లాడి నన్ను పంపించాడు.

మైగాడ్! ఇతడు పాక్ ఐఎస్ఐ ఏజెంట్? అతడి ఫోటో ఆ తర్వాత పేపర్‌లో వచ్చింది. ఫలానా హోటల్‌లో బాంబు దాడి చేసిన వారిలో అతడు కూడ ఉన్నాడని అందులో వేశారు. ఆ విషయం తెలిసిన వెంటనే నేను మా కంపెనీలో ఎంక్వయిరీ చేసాను ఆరోజు ఎయిర్ పోర్ట్‌లో నన్ను రిసీవ్ చేసుకున్న వ్యక్తి ఎవరని. అసలు ఆ రోజు నాకోసం కంపెనీకి ఎవరిని ఎయిర్ ఫోర్ట్‌కు పంపలేదని రిసెప్షనిస్ట్ తెలిపింది. దాంతో నాకు కొద్దిగా కంగారు వచ్చింది. అయితే ఆ విషయం ఎవరికీ తెలియదు కదాని నేను దానిని వదిలేశాను.

"ఇప్పుడు" కదిలింది మా డైరెక్టర్ కంఠం" మేము అడిగిన సాఫ్ట్‌వేర్ తయారు చేసివ్వకపోతే ఈ ఫోటోలు పోలీసుల చేతికి వెళ్తాయి. ఆ తర్వాత ఏం జరుగుతుందో నీకు చెప్పాల్సిన అవసరం లేదనుకుంటాను".

అర్థమయింది నేనెలాంటి ఊబిలో చిక్కుకున్నానో. ఆ టెర్రరిస్ట్ ఎవరో తమకు తెలీదంటారు కంపెనీ వారు. అలాంటప్పుడు నాకు, ఆ టెర్రరిస్ట్‌కు వున్న సంబంధం

ఏమిటంటే పోలీసులు అడుగుతారు. అసలు బాంబుదాడిలో ఆధారాలు దొరకకుండా పిచ్చెక్కుతున్న పోలీస్‌లు నన్ను అరెస్ట్‌చేసి చిత్రహింసలు పెడతారు.

నేను ఎలాంటి ఊబిలో చిక్కుకున్నానో అర్థమయింది. నేనెలా ఆలోచనల్లో వుండగానే డైరెక్టర్ కంఠం కదిలింది.

“ఇరవై నాలుగు గంటలు టైమిస్తున్నాను. బాగా ఆలోచించుకొని ఓ నిర్ణయానికి రా...... ఈ లోపు ఈ విషయాన్ని మీ వాళ్ళకు ఎవరికి చెప్పొద్దు! చెపితే నీ ప్రాణాలకు ప్రమాదం.... మా కంపెనీ వెనకాల ఓ పెద్ద హస్తం వుంది. మంత్రి మండలిలో వున్న ఓ పెద్ద వ్యక్తి దీని వెనకాల వున్నాడు. అతడి రహస్య నామం బ్లాక్‌మాస్. అందువల్ల నీవు మమ్మల్నేం చేయలేవు. ఈ విషయం ఎవరికైనా చెబితే నీ ప్రాణాలకే ప్రమాదం...’’ ఫోటోలు జేబులో పెట్టుకుంటూ అన్నాడతడు.

తల బ్రద్దలవుతుండగా బయటికి వచ్చాను.

ఆ రాత్రంతా ఆలోచనలు. ఆ ఆలోచనల్లో నీవు, అమ్మ, నాన్న, గుర్తొచ్చారు. వాళ్ళడిగిన దానికి ఒప్పుకోకపోతే నన్ను దేశద్రోహిగా ఉరికంబం  యెక్కిస్తారు.

అలా అని వాళ్ళు అడిగిన సాఫ్ట్‌వేర్ తయారు చేసినా అదీ దేశద్రోహం క్రిందికే వస్తుంది. నన్ను కుట్రకేసులో తేలిగ్గా ఇరికించిన ఆ దుర్మార్గుల చేతిలోకి ఆ సాఫ్ట్‌వేర్ వస్తే ఏం జరుగుతుందో తేలిగ్గా ఊహించవచ్చు. అలా జరగకూడదు. మరి...?

ఇక నాకు మిగిలింది ఇక్కడ నుండి పారిపోవడం. కాని ఎంత కాలం పారిపోగలను? అయినా అంతకంటే గత్యంతరం లేదు. పారిపోయి నీ దగ్గరకు రావడం.....

కాని నేను పారిపోతున్నానని తెలిస్తే నన్ను చంపేస్తారు. అయినా నిన్ను కడసారి చూడాలన్న కోరికతో తెగించి పారిపోయి వస్తున్నాను.

అంతేకాదు, ఈ డైనమిక్ సాఫ్ట్‌వేర్ లిమిటెడ్ వెనకాల మంత్రి మండలిలో ఓ ప్రముఖ వ్యక్తి ఉన్నాడట. అతడెవరో తెలియడం లేదు.

ఒక వేళ నేను నిన్ను కలుసుకోలేకపోతే వీరు నన్ను చంపేసి ఉంటారని భావించు. ప్రియతమా! నేను  అసహాయ స్థితిలో వున్నాను. నాకు డైరెక్టర్ మీద, దాని వెనకాల వున్న వారి మీద పగతీర్చుకోవాలనుంది.. కాని నేను నిస్సహాయుడిని.  నాకు ఈ ప్రపంచంలో మిగిలింది నీవొక్కదానివే. అందుకే నీకు ఏమాత్రం అవకాశం వున్నా వారి మీద నీవే పగ తీర్చుకోవూ? ఇదే నా ఆఖరి కోరిక ప్రియతమా!

ఇక వుంటాను ప్రియతమా! ఇప్పటికే వారు నన్ను వెంటాడుతున్నారన్న అనుమానం వస్తోంది....

ఆ ఉత్తరం అక్కడితో ఆగిపోయింది. అంటే! తన భర్తని ఎవరో అనుసరించారు. అతడు అతి కష్టం మీద ఈ ఉత్తరాన్ని పోస్ట్‌లో పడేసుంటారు. అందుకే ఆ ఉత్తరానికి స్టాంపులు అంటించలేదు. ఆ స్టాంపులు మొత్తానికి డ్యూ అమౌంట్ రెట్టింపును పోస్ట్‌మాన్ తన దగ్గర వసూలు చేశాడు. ఆ ఉత్తరాలలో వున్నది పూర్తిగా తన భర్త చేతిరాతే.

అంతులేని నిర్వేదం ఆమెలో.

దుఃఖం గొంతులోనే సుడులు తిరుగుతోంది తప్ప బయటకు రావడం. పిడుగులు బ్రద్దలవుతున్నాయి ఆమె హృదయంలో.

నిన్నటివరకు వస్తాడనుకున్న తమ ప్రియనేస్తం తాలూకు ఆశలు నేడు అడియాశలు అయ్యాయి. ఎన్నో ఏళ్ళ విరహంతో ఊగిపోతున్న తనకు పూర్తి నిరాశ చేకూర్చాడు. భగవంతుడు నిర్దయతో కొట్టిన బాణంతో విలవిలలాడిపోయిందామె. ఆకాశంలోంచి ఓ రాబందువు ముక్కుతో కొరికేసినట్లుగా కకావికలమై వుందామె.

అప్పటివరకు నిర్వేదంతో మూసుకున్న ఆమె కనురెప్పలు తెరచుకున్నాయి.

ఆ కళ్ళల్లో కసి, ద్వేషం, ఉన్మాదం,.... తన ప్రియుడిని చంపిన వాళ్ళమీద పగతీర్చుకోవాలన్న ఉద్వేగం...  తన దాంపత్య జీవితాన్ని పెళ్ళయిన రెండు మూడేళ్ళకే కాలరాచిన రాబందులను కడతేర్చాలన్న క్రోధం ఆమెలో...

## ②

జీవితంలో కొన్ని కొన్ని సంఘటనలు చాలా కాకతాళీయంగా జరిగిపోతాయి. అలాంటి వాటికి లాజిక్ ఉండదు. భావాలు వేరైనా హృదయాలు ఒక్కటే, స్వరాలు ఏడయినా రాగం ఒక్కటేనన్నట్లుగా విశ్వంలో తూర్పు పడమరలు ఏకమవుతాయి.

అదే జరిగింది మేఘసంజన, శ్రీమంత్‌ల విషయంలో.

ఆమె పల్లెలో పుట్టింది. అతడు పట్నంలో పుట్టాడు. ఆమె ఇంటర్మీడియట్ మాత్రమే చదవగా, అతడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఆమె ప్రకృతి భక్తురాలు. అతడు ఆధునిక యువకుడు.

వాళ్ళిద్దరి మధ్యనున్న ఆ 'గ్యాప్' ఎలా ఫిలప్ అయ్యిందో తెలుసుకోవాలంటే కొద్ది నెలలు వెనక్కి వెళ్ళాలి.

ఆమె తండ్రి ఓ ప్రభుత్వ ఆఫీసులో గుమస్తా. ఈ కాలపు సంస్కృతికి విరుద్ధంగా ఇరవై నాలుగు గంటలూ ఆఫీసులోనే కష్టపడే వారు. ఇతరులు పనిచేయకుండా నిద్రపోతున్నా అతడు మాత్రం తన పని తాను చేయడమే కాక ఆఫీసర్లు అడిగితే ఇతరుల పనిని కూడా తన నెత్తిమీద వేసుకొని తిరిగేవాడు. పనే దైవం అని గాఢంగా నమ్మేవ్యక్తి అతడు. కష్టపడే వాడికి జగమంతా లక్ష్మీదేవిమయం అంటూ గాఢంగా విశ్వసించే వాడు.

అలాంటి అతడికి ఓ దుర్ముహూర్తంలో షాక్ తగిలింది.

రావాల్సిన ప్రమోషన్ అతడికి రాలేదు. అది ఒకటవ షాక్!

ఆ ప్రమోషన్ కూడా ఎప్పుడూ ఆఫీసుకు రాకుండా బయట స్వంత వ్యాపారాలు చక్కబెట్టుకునే ముకుందానికి వచ్చింది.

అది మరో షాక్. ఇరవై నాలుగ్గంటలూ ఆఫీసులోనే పడుంటూ పెళ్ళాం పిల్లలను సైతం పట్టించుకోకుండా గానుగెద్దులాగా కష్టపడే తనకు ప్రమోషన్ రాలేదు. కనీసం ఇంగ్లీషులో ఓ లీవ్ లెటర్ కూడా రాని వ్యక్తికి ప్రమోషన్ రావడం అతడికి షాక్ మీద షాక్ తగిలింది.

అదేమిటని పై అధికారిని ప్రశ్నించిన అతడిని వారు చెప్పిన సమాధానం నివ్వెరపరిచింది.

“అతడికి కంప్యూటర్ పరిజ్ఞానం ఉంది. మీకు లేదు”

“నిజానికి మన ఆఫీస్‌ని ఇంకా కంప్యూటరీకరించలేదు. దాని వల్ల ఉపయోగం ఏమిటి?” అడిగాడు అతడు ఆవేశంగా.

“నిజమే! కాని రాబోయే రోజులలో ఆఫీసుని కంప్యూటరీకరిస్తున్నాం. అందుకే...” నసిగాడు పై అధికారి.

“అలాంటప్పుడు దానిని నేను నేర్చుకునేవాడిని కదా! నాకెందుకు అవకాశం ఇవ్వలేదు”

జవాబు చెప్పకుండా తలవంచుకున్నాడు అధికారి. ఆ తర్వాత తెలిసింది పై అధికారికి ప్రమోషన్ ఇవ్వబడ్డ వ్యక్తి కావాల్సిన వాడని. ఈ వ్యవస్థ తాలూకు వికృతరూపం అతడిని తీవ్రంగా గాయపరిచింది.

అప్పట్నుంచి అతడు త్రాగుడిని ఆశ్రయించాడు తన బాధ మరిచిపోవడానికి.

ఎప్పుడూ త్రాగుడు... త్రాగుడూ... అదే ధ్యాస అతడికి. ఆ ధ్యాసలోనే వుండి ఆఫీసుకు వెళ్ళడం సైతం మానేశాడు.

ఫలితంగా కొన్నాళ్ళకు అతడి ఉద్యోగం పోయింది. వచ్చిన కొద్దిపాటి పెన్షన్, గ్రాట్యూటీ డబ్బుని సైతం తిరిగి త్రాగుడికే ఖర్చుపెట్టేవాడు. అదేమని వారించిన భార్యను తిట్టేవాడు, కొట్టేవాడు.

కొన్నాళ్ళకూ ఆ డబ్బులూ అయిపోయాయి. త్రాగుడు కోసం డబ్బులేక అల్లాడిపోయేవాడు. ఎవరైనా త్రాగుడు పోస్తారేమోనని ఆ వైన్‌షాపు దగ్గరే నిలబడి పోయేవాడు. అలా క్రమక్రమంగా అతడిలో విచక్షణా జ్ఞానం పోయి పిచ్చివాడయ్యాడు.

ఆ పిచ్చితనంలో వుండగానే ఓ రోజు అతడిని లారీ ఢీకొట్టింది. ఆ మత్తులోనే అతడు చనిపోయాడు.

తండ్రి చనిపోయిన తర్వాత తల్లి అనారోగ్యంతో మంచమెక్కింది. తండ్రిలేక పోవడం, ఉన్న తల్లి అనారోగ్యంతో మంచమెక్కడం ఆమెని కొద్దిగా మానసికంగా కృంగతీశాయి.

మామూలుగా ఆ పరిస్థితుల్లో ఇంకొకరయితే రోడ్డుమీద పడేవారు. కాని భగవంతుడు ఆమెకు అందంతోపాటు తెలివితేటలు, లాజికల్ థింకింగ్ ఇచ్చాడు.

దాంతో సర్వశక్తులూ కూడదీసుకుంటూ ఆమె ట్యూషన్స్ చెప్పసాగింది. తనకంటే క్రింది తరగతివారికి ట్యూషన్ చెప్పసాగింది. మొదట్లో అంత గేలి చేశారు అంత చిన్నపిల్ల ట్యూషన్ చెప్పడమేమిటని. కాని కొద్దిరోజులకే ఆమె దగ్గర ట్యూషన్‌లకు చేరిన విద్యార్థుల ద్వారా ఆమె అద్భుత ప్రతిభ తెలిసింది. అనన్య సామాన్య భావ వ్యక్తీకరణ పద్దతులు, సులువు మార్గాలు ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా చెప్పడంవల్ల మిగతా పిల్లలను సైతం ఆమె దగ్గర ట్యూషన్‌లో చేరడానికి మార్గాన్ని సుగమనం చేశాయి.

మామూలుగా ఆ పరిస్థితుల్లో వున్న వారికి చుట్టూవున్న మనుషులమీద, సమాజం మీద కసి కోసం పెరుగుతాయి. కాని ఆమెకు మాత్రం అలాంటి భావాలు ఏర్పడలేదు. పైపెచ్చు ఈ సమాజంలో తనలాంటి వారు ఇంకెంత మంది వున్నారో, వారికి సహాయం చెయ్యడం ఎలా అన్న ఆలోచనలో అన్వేషణ కొనసాగించిందామె.

ఆ అనేషణలో కన్పించిందో ఓ మార్గం ఆమెకు.

**ఆ మార్గం... శివసదానంద స్వామి ఆశ్రమం.**

ఆ ఆశ్రమంలో బోధించే యోగ, ప్రాణాయయం, ధ్యానాన్ని ఆమె ఆచరించడమే కాకుండా తన తల్లికి సైతం అలవాటు చేసింది. తన చుట్టూ వున్న వారికి వాటి ద్వారా స్వాంతన పరిచేందుకు ప్రయత్నాలు చేయసాగింది.

ఆమె ప్రయత్నాలు వల్ల ఆమె తల్లి పూర్తిగా స్వస్థత పొందింది. తల్లి ఎప్పటికీ స్వస్థత పొందలేదన్న డాక్టర్ల నమ్మకాన్ని ఆమె వమ్ము చేసింది. ఎప్పుడూ మంచం దిగని తల్లి తన కూతురి ట్రైనింగ్ వల్ల పూర్తి ఆరోగ్యవంతురాలైంది. తల్లే కూతురికి పాఠాలు చెప్పాల్సిన ఆమె తల్లికే తనయగా శిక్షణ ఇచ్చింది.

అంతేకాదు. ఆ ఆశ్రమంలో బోధించే స్వామీజీ ప్రసంగాలు ఆమెకు సమాజం మీద ప్రేమ, విశ్వాసం మరింతగా పెంచాయి. దానితో ఆమె ప్రతి ఆదివారం, ఇతరసెలవు దినాలలో ఆశ్రమంలో చేరి తాను ఓ సేవికలా సేవలు అందించసాగింది.

ఆ సేవిక పాత్రలో వున్నప్పుడే ఆమె శ్రీమంత్ కంట పడింది.

**ఆ కంటపడటమే ఆమె జీవితంలో పెనుమార్పు సంభవించడానికి కారణం అయింది.**

## ③

"యువర్ అటెన్షన్ ప్లీజ్! నౌ వీ ఆర్ రీచింగ్ హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్! అంతా రెడీగా వుండండి....."

ఫ్లయిట్‌లో ఆ అనౌన్స్‌మెంట్ వినిపించగానే అంతా సర్దుకుని కూర్చున్నారు. ఎయిర్ ఇండియా ఆకాశం నుండి మెల్లమెల్లగా రన్‌వే మీద దిగసాగింది. ఆ తర్వాత మెల్లిగా ఆ ఎయిర్ పోర్ట్‌లోకి ప్రవేశించసాగింది.

ఆ విమానం అక్కడ ఆగి ఆగగానే ట్రాలీ వచ్చి పక్షిముక్కలా దానికి అతుక్కుంది.

అందరితో పాటు ఫ్లయిట్ దిగాడు శ్రీమంత్. అతడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.

చాలా తక్కువ సమయంలో అద్భుత ప్రోగ్రామర్‌గా ఎదిగాడు. అతడు డెవలప్ చేసిన ప్రోగ్రామ్‌లకు ఎన్నో ప్రశంసలు లభించాయ్.

అతడి వయస్సు ఇరవై ఐదు సంవత్సరాలు. మంచి అందగాడు. ఆడపిల్లలు ఒకసారి చూస్తే కళ్ళుతిప్పుకోలేరు. అలాంటి అతడు చాలా కాలం తర్వాత స్వంత గడ్డపైన అడుగుపెట్టాడు. తల్లి దండ్రులు పెళ్ళిచేసుకోమంటూ గత రెండేళ్ళుగా పోరుపెడుతున్నారు. రెండు మూడు సంబంధాలు అతడికోసం రెడీగా వున్నాయని, అతన్ని వెంటనే రమ్మంటూ ఫోన్‌ల మీద ఫోన్‌లు చేయసాగారు తల్లిదండ్రులు.

కృత్రిమంలో పుట్టి కృత్రిమంలో బ్రతికే అనేక అమ్మాయిల్ని అతడు చూశాడు. బిపిఓ సెంటర్లలో, కాల్‌సెంటర్స్‌లో అమ్మాయిలు ఎంత మెకానికల్‌గా బ్రతుకును ఈడ్చుకుంటూ వస్తున్నారో అతడు స్వయంగా చూశాడు. బ్రతికే డబ్బుమయంగా, జీవనమే లగ్జరీమయంగా ఈడ్చుకుంటూ వస్తున్నారు. దాంతో అతడికి సాఫ్ట్‌వేర్ అమ్మాయిలంటే విరక్తి పుట్టేసింది.

చివరకు తన ఆఫీసు వారు - హైదరాబాద్ బ్రాంచ్‌లో ప్రోగ్రామ్‌లోని బగ్స్ సరిచేయమని కోరటంతో అతడు బయలుదేరక తప్పలేదు. అటూ ఆఫీసు పని, ఇటు కన్నవారి అభ్యర్థన వల్ల అతడు ప్రయాణం చేయాల్సి వచ్చింది.

అతడు ఎయిర్‌పోర్ట్ బయటకురాగానే ఆఫీసుకారు బయట నిలబడి వుంది. అక్కడ బ్రాంచ్ ఆఫీస్ డ్రైవర్ అతడిని కారులోకి వినయంగా రిసీవ్ చేసుకున్నాడు.

కారు బయలు దేరింది. కారులో చల్లటి ఏసీ అతడిని స్వాంతన పరచలేకపోతోంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Aame+O+Prabhanjanam**

* * *